క్లుప్తంగా

ఎయిడ్స్ నివారణపై అవగాహన అవసరం



ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ పాపారావు

ఎస్.రాయవరం : ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వమ్మవరం సర్పంచ్ పాలపర్తి పాపారావు అన్నారు. వమ్మవరం గ్రామంలో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్‌వర్కర్ల స్కీమ్ ఆధ్వర్యంలో బుధవారం ఎయిడ్స్ నివారణ, జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గొంతిన సత్యనారాయణ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడి రైతు కుటుంబానికి బీమా మంజూరు



బీమా చెక్‌ను అందజేస్తున్న వెంకటరమణ

కోటవురట్ల: అనారోగ్యం కారణంగా మృతి చెందిన పాడి రైతు కుటుంబానికి బీమా నగదు మంజూరైంది. బి.కె.పల్లికి చెందిన పెట్ల లింగన్నాయుడు విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేస్తూ అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఈ మేరకు విశాఖ డెయిరీ సిబ్బంది అతని కుటుంబ సభ్యులకు బీమా నగదును బుధవారం అందజేశారు. ఎంపీటీసీ పెట్ల రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ పెట్ల వెంకట రమణ చేతుల మీదుగా మృతుడు లింగన్నాయుడు భార్య చినబుల్లికి చెక్ అందజేశారు. సంఘ అధ్యక్షుడు పెట్ల సన్యాసినాయుడు, డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై ఎరువుల పంపిణీ



రైతులకు రాయితీపై ఎరువులు అందజేస్తున్న మునగపాక సర్పంచ్ అప్పారావు

మునగపాక : రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు అన్నారు. స్థానిక ఆర్‌బీకేలో రైతులకు రాయితీపై ఎరువులను ఆయన బుధవారం అందజేశారు. అప్పారావు మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలను రాయితీపై సీజన్‌లో ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆర్‌బీకే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఏఏ సింధూజ పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

యలమంచిలి : కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని ఎంపీడీవో అప్పలనాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరానికి జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్లతో వచ్చి ఆరోగ్య సమస్యలు పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి అమ్మవారి పందిరి రాట



వాడ్రాపల్లిలో రాట మహోత్సవం

మునగపాక : వాడ్రాపల్లిలో బుధవారం దుర్గాదేవి అమ్మవారి పందిరి రాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పెదరామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో జరిపారు. దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా పందిరి రాట అలాగే పసుపు ముహూర్తాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, పెద్దలు కాండ్రేగుల రమణబాబు, మళ్ల వరహా నరసింగరావు, లీలా భాస్కరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట



కోటవురట్ల వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే బాబూరావు



అంగన్‌వాడీ పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

కోటవురట్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షించి దేశ చరిత్రలో లేని విధంగా ప్రజల వద్దకే వైద్య సేవలను పంపిస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కోటవురట్ల సచివాలయం -1 పరిధిలో జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం సందర్శించారు. వైద్యశిబిరంలో బీపీ ఇతర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అంతకుముందు అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక నిధులను కేటాయిస్తూ ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపుతున్నారన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన వైద్యశిబిరాలలో సుమారు 6 లక్షల మంది వైద్య సేవలు పొందారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, సర్పంచ్ అనిల్‌కుమార్, కో ఆప్షన్ మెంబర్ ఖుదాబాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణమూర్తిరాజు, రమణమూర్తి, కొరుప్రోలు రమణ, శింగంపల్లి కిషోర్, కృష్ణారావు, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఈవోపీఆర్డీ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సంతోష్‌కుమార్, ఎంపీహెచ్‌ఈవో గోవిందరావు, వైద్య, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశంలో ఆదర్శంగా జగనన్న సురక్ష

మునగపాక: ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష దేశంలోనే గొప్ప కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. మండలంలోని వాడ్రాపల్లి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సురక్ష శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ మల్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, సచివాలయ కన్వీనర్లు శీరా రమణమ్మ, పెతకంశెట్టి రామజోగినాయుడు పాల్గొన్నారు. కాగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గ్రామాల్లో వైద్య సేవలందించేందుకు తీసుకున్న సురక్ష కార్యక్రమం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.

యలమంచిలి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసాని రాష్ట్రం ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు అన్నారు. బుధవారం యలమంచిలి మండలంలో షేకాశిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఆయన డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించేలా వైద్య సేవలు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. జగనన్న ఆరోగ్య శిబిరంలో 7 రకాల వైద్య పరీక్షలు చేస్తారని, మందులు ఉచితంగా అందిస్తారని అన్నారు. ఆరోగ్య శిబిరంలో ఎమ్మెల్యే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్య దొర, రూరల్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సేనాపతి రాము, గంధం శివ, సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు ఆదరణ

నక్కపల్లి : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మూడు గ్రామాల్లో నివసిస్తున్న గంగపుత్రులకి ఎంతో ఉపయోగమని పెదతీనార్ల సర్పంచ్ మైలపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం గ్రామంలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. దీన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం జగనన్న ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15 రోజులపాటు ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య సమస్యలు గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ తాతారావు పాల్గొన్నారు.

రాంబిల్లి: ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. పంచదార్లలో బుధవార నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. చంద్రబాబు పాలనలో పీహెచ్‌సీల్లో వైద్యులు, మందులు వుండేవి కావన్నారు. జగనన్న పాలనలో పీహెచ్‌సీల్లో ఇద్దరేసి వైద్యులను నియమించడం జరిగిందన్నారు. జెడ్పీటీసీ ధూళి నాగరాజు, రమణమూర్తిరాజు(శ్రీనుబాబు), మండల సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, ఎంపీడీవో కొండలరావు, తహసీల్దార్ భాగ్యవతి పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పెదతీనార్ల గ్రామంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



పంచదార్లలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



కంటి రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ సంధ్య



వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

మావి స్కీములు, వాళ్లవి స్కాములు



నక్కపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాబూరావు



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

- వచ్చే ఎన్నికల్లో రెండింటి మధ్యే పోటీ
- ప్రజలను ఓటు అడిగే హక్కు మాకే ఉంది
- ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

నక్కపల్లి: మా ప్రభుత్వంలో స్కీములు, వాళ్ల ప్రభుత్వంలో స్కాములు ఈ రెండింటికి మధ్యే వచ్చే ఎన్నికల్లో పోటీ ఉంటుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. బుధవారం ఆయన నక్కపల్లిలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తున్నాయా లేదా తెలుసుకున్నారు.

వార్డుల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. టీడీపీ ప్రభుత్వంలో తెలుగు తమ్ముళ్లకు లబ్ధి చేకూర్చడం కోసం స్కాములు చేసి రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసారని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం నవరత్నాలు వంటి స్కీములు ప్రవేశ పెట్టి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో దాదాపు రూ.2.40 లక్షల కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీకి 2024 ఎన్నికల్లో ఓటేసి గెలిపించి జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు, అర్హత, ధైర్యం ఒక్క వైఎస్సార్‌సీపీకే ఉందన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం పథకాలను అమలు చేసి బ్రోకర్ వ్యవస్థకు చరమగీతం పాడారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ వంటి సంస్కరణలను తీసుకు వచ్చి ప్రతి పేదవాడికి ఇంటి వద్దే మెరుగైన వైద్యం అందజేసే బృహత్తర ప్రక్రియ జరుగుతోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదేళ్ల నుంచి నక్కపల్లిలో సర్పంచ్, ఎంపీటీసీ పదవులను వైఎస్సార్‌సీపీకే కట్టబెడుతున్న గ్రామ ప్రజలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నానన్నారు. నక్కపల్లి ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, వార్డు సభ్యులు బంగార్రాజు, అల్లాడ కొండ, మండల పార్టీఅధ్యక్షుడు నర్సింహమూర్తి, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచిలి తాతబాబు, ఉప సర్పంచ్ వీసం రాజు, దేశెట్టినాగు, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పరిపాలనాధికారి సీతారామరాజు, ఎంఈవో కుంచం నరేష్, ఏఈ నరేంద్ర, కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

రూ.4 కోట్లతో రైల్వేస్టేషన్ రోడ్డు విస్తరణ పనులు

- రోడ్డును పరిశీలించిన వీఎంఆర్‌డీఏ, మున్సిపల్ ఇంజినీర్లు
- త్వరలో పనులు ప్రారంభం



రోడ్డును పరిశీలిస్తున్న వీఎంఆర్‌డీఏ, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు

యలమంచిలి : పట్టణంలో రూ.4 కోట్లతో రైల్వేస్టేషన్ రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు మున్సిపల్ డీఈ కె.వీరయ్య తెలిపారు. బుధవారం విశాఖపట్నం వీఎంఆర్‌డీఏ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలసి స్టేషన్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి కూడలి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం నుంచి రైల్వేస్టేషన్ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఇరువైపులా పునరుద్ధరించడం, కల్వర్టుల పునరుద్ధరణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి సూచనల మేరకు విస్తరణ పనులు త్వరలో చేపట్టనున్నట్టు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, వీఎంఆర్‌డీఏ కార్యనిర్వాహక ఇంజినీరు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు స్థానిక మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందితో కలసి బుధవారం స్టేషన్‌రోడ్డును పరిశీలించారు.

రైతులకు రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాలు పంపిణీ



రైతులకు రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాలు అందజేస్తున్న దృశ్యం

మునగపాక : రైతులకు రాయితీపై యంత్రాలను అందజేస్తున్నామని మండల పశు వైద్యాధికారి లావేటి ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. రాయితీ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక పశువైద్యాలయంలో బుధవారం రైతులకు గడ్డి కత్తిరించే యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రం ఖరీదు రూ.33970 కాగా 40 శాతం రాయితీ అనగా రూ.13588 కాగా రైతు తన వాటాగా రూ.20382 చెల్లిస్తే సరిపోతుందన్నారు. పశుగ్రాసాన్ని ముక్కలుగా కోసి పశువులకు అందించడం వల్ల గడ్డి వృధాను అరికట్టవచ్చని అన్నారు. అలాగే పశువు జీర్ణం అరుగుదల పెరిగి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ముదురుగడ్డిని కత్తిరించి పశువులకు వేయడం వల్ల పాలలో కొవ్వు శాతం పెరుగుతుందన్నారు. యంత్రాలు కావాల్సిన రైతులు సమీపంలోని ఆర్‌బీకేలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రదీప్‌కుమార్ కోరారు.

హిందూ ధర్మ పరిరక్షణకు . ధార్మిక బృందాలు



మంగవరం గ్రామంలో మండల సమావేశం

పాయకరావుపేట : మంగవరం గ్రామంలో బుధవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామాలయం వద్ద మండల సమావేశం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణకు గ్రామ గ్రామాన ధార్మిక బృందాల ఏర్పాటు, దేవాలయాల్లో వారం వారం భజన కార్యక్రమాలు, రెండో శనివారం సత్సంగాలు సమావేశాలు, ఏకాదశి నాడు నగర సంకీర్తన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి జరిపించాలని ఈ సమావేశంలో సబ్ డివిజన్ కన్వీనర్ నీలాపు వెంకటరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తాడి సూర్యమూర్తి, చేపల అప్పలరాజు, పిల్లా రాంబాబు, గ్రామ కన్వీనర్లు రమణ, గొర్ల వెంకటరమణ, మండల సభ్యులు రేకపల్లి లక్ష్మణరావు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారఖకట్టా వీరబాబు పాల్గొన్నారు.

ఉప్పవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



ఉప్పవరంలో స్టాల్స్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు

అచ్యుతాపురం(అనకాపల్లి): ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కన్నబాబు రాజు అన్నారు. అచ్యుతాపురం మండలంలోని ఉప్పవరంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలు స్టాల్స్ పరిశీలించారు. ప్రజలకు ఉన్న ఎటువంటి అనారోగ్య సమస్యనైనా ఇటువంటి శిబిరాల్లో తెలుసుకొని నయం చేసే విధంగా ప్రభుత్వం దశల వారీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, జిల్లా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు, గంగిరెడ్డి రాము, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

400 మందికి ఉచిత వైద్య పరీక్షలు



కంటి రోగులకు కళ్లజోళ్లు అందిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రోగ్రామ్ మేనేజర్ రమణ కుమార్

పాయకరావుపేట : మండలంలో గల సత్యవరం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఎ.సాంబశివరావు పర్యవేక్షణలో మంగవరం, శ్రీరాంపురం వైద్య సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సుమారు 400 మంది రోగులకు షుగర్, బీపీ, గుండెకు సంబంధించిన సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు, ఎముకలు కీళ్ళ నొప్పులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. రోగులకు రక్త పరీక్షలు, ఇసిజి పరీక్షలు కూడా నిర్వహించారు. వైద్య శిబిరంను జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రోగ్రామ్ మేనేజర్, వైద్య శిబిరాల పరిశీలకులు డాక్టర్ రమణకుమార్ సందర్శించారు. కంటి పరీక్షలు చేసిన వారికి కళ్లజోళ్లు అందించారు. డాక్టర్ ఇషాక్ మహమ్మద్, డాక్టర్ కనక మహాలక్ష్మి, డాక్టర్ ఎం.కిశోర్ కుమార్, డాక్టర్ తులసి నవీన ఈ కార్యక్రమంలో వైద్య సేవలందించారు. సత్యవరం సర్పంచ్ సకిలేటి రాము, ఎంపీటీసీ యాగదాసు శ్రీదేవి శేఖర్, మంగవరం, శ్రీరాంపురం వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై పరిశీలన

అచ్యుతాపురం(అనకాపల్లి): హరిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై పాటిస్తున్న విధానాలను ఉత్తరాంధ్ర రీజనల్ ఆఫీసర్ హేమసుందర్ పరిశీలించారు. బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించిన ఆయన పంటపొలాలు పరిశీలించి రైతులు అవలంభిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి నాయుడుబాబు, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

అచ్యుతాపురం(అనకాపల్లి): మైతాన్ అలైస్ కంపెనీ లిమిటెడ్ ఎస్ఈజెడ్‌లో శ్రీ సత్యసాయి భజన మండలి, హరిపాలెం- అందలాపల్లి గ్రామాల ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 45 మంది రక్తదానం చేశారు. కంపెనీ అధ్యక్షుడు సనత్‌కుమార్, హెచ్ఆర్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ కనకదుర్గ, ల్యాబ్ టెక్నిషీయన్‌లు ప్రసాద్, వెంకటేష్, లోకేష్, మండలి సభ్యులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో ఫైలట్ వాటర్ పథకం



తాగునీటి కుళాయిలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి

యలమంచిలి : పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. బుధవారం యలమంచిలి మున్సిపాలిటీ పరిధి పెదపల్లి వార్డులో శ్రీరామ్‌నగర్, శేషుకొండ కాలనీల్లో 10 లక్షల రూపాయలతో నిర్మించిన ఫైలట్ వాటర్ స్కీంకు ఆమె భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా శ్రీరామ్‌నగర్ ,శేషుకొండ కాలనీల్లో రూ.10 లక్షలతో ఫైలట్ వాటర్ స్కీం చేపడుతున్నట్టు తెలిపారు. త్వరలో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా రక్షిత మంచి నీటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, డీఈ వీరయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, మున్సిపల్ కౌన్సిలర్‌లు సచివాలయ వార్డు సిబ్బంది, వలంటీర్లు, స్థానిక వార్డులో ప్రజలు పాల్గొన్నారు.

వరిలో పొడ, ఎండాకు తెగుళ్లు



ఎండాకు తెగులు సోకిన వరిపైరు



తెగులు సోకడంతో ఎండిపోయిన ఆకులు

రాంబిల్లి : వరిపైరును చాలా ప్రాంతాల్లో పొడ తెగులు ఆశించిదని అక్కడక్కడ బ్యాక్టీరియా ఎండాకు తెగులు సోకిందని హరిపురం బీసీటీ కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ తెలిపారు. పొడ తెగులనే పాముపొడ తెగులు అని కూడా అంటారన్నారు. పొడ తెగులు సోకిన వరి పైరు నీటి మట్టానికి దగ్గరలో పాము పొడ లాంటి మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకులు, దుబ్బులు ఎండిపోతాయన్నారు. ఈ తెగులు నియంత్రణకు వెంటనే 2 మిల్లీలీటర్ల హెక్సా కొనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. లేదా ఒక మిల్లీలీటర్ ప్రాపికొనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన చోట ఆకు అంచులు వెంబడి, మధ్య ఈనె పక్కలో రిబ్బన్ లాగా ఆకులు పసుపు రంగుకు మారి క్రమేపీ ఎండిపోయి చనిపోతాయన్నారు. ఈ తెగులు నియంత్రణకు 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందు, 2 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ సల్ఫేట్(స్ప్రేడోమైసిన్) మందును 10లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అంటే ఎకరాకు 600 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్, 40 గ్రాముల స్ప్రేడోమైసిన్ పిచికారీ చేయాలని సూచించారు. యూరియా వేయడం వల్ల తెగులు ఉధృతి పెరుగుతుందన్నారు. పొటాష్ ఎరువులు వేయాలని సూచించారు. నీటి పారుదల ఆపడం వల్ల తెగులు పక్క పొలాలకు వ్యాప్తి చెందకుండా ఉంటుందన్నారు. తెగులు ఉధృతి తగ్గాక యూరియాను తక్కువ మోతాదులో దఫదఫాలుగా వేసుకోవాలని సూచించారు.

జగనన్న సురక్షతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం




ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎస్.రాయవరం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో నిరుపేదలు పూర్తి స్థాయిలో కార్పొరేట్ వైద్యం చేయించుకోవచ్చని సర్వసిద్ధి పీహెచ్‌సీ వైద్యాధికారి శక్తిప్రియ అన్నారు. లింగరాజుపాలెం, కర్రివానిపాలెం గ్రామాల్లో లింగరాజుపాలెం సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్వసిద్ధి, పెనుగొల్లు పీహెచ్‌సీ వైద్యులు శక్తిప్రియ, వాసంతి, రాజేశ్వరిలతో పాటు స్త్రీల వైద్య నిపుణులు ఎ.జయలక్ష్మి, ప్రత్యేక వైద్యనిపుణులు జి.స్వాతిలక్ష్మి, ఆప్తలమిక్ అధికారి బి.వెంకటరావు, వైద్య పరీక్షలు అందించారు. 439 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 17 మందిని మెరుగైన వైద్య సేవలకు పట్టణ ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎ.వి.ఎస్. సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి ఏఎస్ఎస్ఏఎన్ మూర్తి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఆక్రమిత భూములు అప్పగించండి

పాయకరావుపేట : మండలంలోని ఈదటం గ్రామ రెవెన్యూ పరిధిలో పాల్మన్‌పేట, రాజయ్యపేట, కొర్లయ్యపేట గ్రామాల్లో గల పలువురికి చెందిన డి.పట్టా భూములను కొందరు ఆక్రమించుకున్నారని ఆయా గ్రామాలకు చెందిన పలువురు బాధితులు మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం గతంలో తమ పూర్వీకులకు ఇచ్చిన భూమిని కొందరు ఆక్రమించుకొన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు విచారణ చేసి తమ భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇప్పించాలని కోరారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన వారిలో మేకా మురళీప్రసాద్, రాంబాబు, నీలపాటి గోపి, గాతాడ పెద్దరాజు ఉన్నారు.

బియ్యం కార్డులపై గోధుమ పిండి సరఫరా



కోటవురట్ల: మండలంలో బియ్యం కార్డులపై రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల కోటాలో చెక్కి గోదుమ పిండి సరఫరా చేపట్టారు. ఇప్పటి వరకు కార్డుదారులకు బియ్యం ఒక్కొక్కరికి 5 కిలోల వంతున ఉచితంగాను, పంచదార రాయితీపై అరకిలో రూ.17కు అందిస్తున్నారు. ఈ నెల నుంచి అదనంగా విటమిన్‌లతో కూడిన గోధుమ పిండి కిలో ప్యాకెట్‌ను రాయితీపై రూ.16కు సరఫరా చేస్తున్నారు. తక్కువ ధరకే గోధుమ పిండి అందించడం పట్ల కార్డుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.